<u>పత్రికా ప్రకటన</u>

**తేది.16.07.2018.**

# మహిళను బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

బుడమేరు మధ్యకట్టకు చెందిన భర్తకు దూరంగా ఉంటున్న వివాహిత మహిళతో సుమారు 10 సంవత్సరాలుగా సహజీవనం చేస్తూ ప్రస్తుతం ఆమెపై అనుమానంతో బెదిరిస్తూ, వేధింపులకు పాల్పడుతున్నాడని, అతని వద్ద దేశవాళి తుపాకి ఉందని సదరు వివాహిత మహిళ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసు వారు సెక్షన్ 323, 506 ఐపిసి మరియు సెక్షన్ 27 ఆఫ్ ఆర్మ్స్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి, నిందితుడైన కొండపల్లి వెంకటకృష్ణారెడ్డిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి ఒక దేశవాళీ .32 రివాల్వర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఇతను విజయలక్ష్మి గ్రూప్స్ అపార్ట్‌మెంట్స్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఇతను గన్నవరంలో నివాసం ఉటుంన్నాడు.

విచారణలో రైల్వే కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న కొండపల్లి వెంకటకృష్ణారెడ్డి రైల్వే కాట్రాక్ట్ పని నిమిత్తం కలకత్తాలో ఉన్న సమయంలో రక్షణ కోసం దేశవాళి తుపాకీని కలకత్తాలో కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

-- xx --